


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి సంపుటి 02 సంచిక 250 01ఫిబ్రవరి2025 వెల -1 పేజీలు -8

## టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం.. నిర్ణయాలు ఇవే

### ప్రధానంగా రథసప్తమి ఏర్పాట్లపై సమావేశం



తిరుమల,

అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించుకుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో 2

## ‘స్వర్ణాంధ్ర’ సాధనలో భాగస్వాములు కండి!

### ఆర్యవైశ్యులకు చంద్రబాబు పిలుపు

# త్యాగం, శక్తికి ప్రతీక వాసవీ మాత

**పెనుగొండలోని వాసవీ ధామ్ సందర్శన**

**అమ్మవారికి తొలిసారి పట్టువస్త్రాల సమర్పణ**

**కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు**

**కల్లుగీత కార్మికులతో మాట్లాడిన చంద్రబాబు**

**కార్పొరేషన్ ద్వారా వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు**

**రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకొస్తామని హామీ**



పెనుగొండ/ఆచంట/భీమవరం,

రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్-2047లో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఆర్యవైశ్యులను వృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటైందన్నారు. దాని ద్వారా వారి వ్యాపారాభివృద్ధికి సహకరిస్తామని భరోసా ఇచ్చారు. వాసవీ మాత ఆత్మార్పణదినం సందర్భంగా శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. వేద పండితులు శాస్త్రోక్తంగా ముఖ్యమంత్రితో అమ్మవారికి పూజలు చేయించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన సమీపంలోని వాసవీధామ్‌ను సందర్శించారు. ఈ ఆలయాన్ని దర్శించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. దేశవ్యాప్తంగా అమ్మవారికి ఆర్యవైశు 2

## వెయిట్ లిఫ్టర్ నీలం రాజుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు


**ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలు**

**వెయిట్ లిఫ్టింగ్ లో 67 కిలోల కేటగిరీలో**

**నీలం రాజుకు గోల్డ్ మెడల్**

**రాష్ట్రాన్ని గర్వించేలా చేశావంటూ సీఎం చంద్రబాబు ట్వీట్**

అమరావతి



ఉత్తరాఖండ్ లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్ నీలం రాజు పసిడి పతకంతో సత్తా చాటాడు. దీనిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. “38వ జాతీయ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ 2

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద కిటకిట

**రాష్ట్రంలో ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు**

**గత కొన్ని రోజులుగా రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీగా వస్తున్న ప్రజలు**

**మొరాయిస్తున్న సర్వర్లు**

అమరావతి

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి నూతన రిజిస్ట్రేషన్ ధరలు అమల్లోకి వస్తున్న సంగతి




తెలిసిందే. కొద్దిమేర రిజిస్ట్రేషన్ విలువలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో, పాత ధరలతో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీగా తరలివస్తున్నారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని 2

## కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు

**పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో సీఎం చంద్రబాబు పర్యటన**

**వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు**

పెనుగొండ

పెనుగొండలో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ లో పర్యటిస్తున్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ఇక్కడి ఆలయంలో 2





## సీఎం చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ నూతన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



అమరావతి

ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా గారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్: మంత్రి నారా లోకేశ్

**డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం**

**మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్**

**విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి**

అమరావతి

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని 2



## ఫిబ్రవరి 2న పుంగనూరు నియోజకవర్గంలో జనసేన బహిరంగ సభ

**‘జనంలోకి జనసేన’ సభ**

**సోమల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సభ**

**ముఖ్య అతిథిగా నాగబాబు**

చిత్తూరు జిల్లా 2



# 'స్వర్ణాంధ్ర' సాధనలో భాగస్వాములు కండి!

## ఆర్యవైశ్యులకు చంద్రబాబు పిలుపు

్యలు ఆలయాలు నిర్మించారని, ఇక్కడి వాసవీ మాత ఆలయానికి భవిష్యత్తులో మరింత పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. 90 అడుగుల పంచలోహ వాసవీ మాత విగ్రహానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వాసవీధామ్ ట్రస్ట్ సభ్యులు చంద్రబాబును సత్కరించారు. తర్వాత సీఎం భక్తులనుద్దేశించి మాట్లాడారు. "మహిళల ఆత్మగౌరవాన్ని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు చాటారు. శాంతి కోసం వాసవీ మాత ఆత్మ బలిదానం చేశారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు, అహింసకు, ఆత్మ త్యాగానికి, ధర్మనిరతికి, శాంతికి ప్రతిరూపం వాసవీ కన్యకాపరమేశ్వరి. అమ్మను వేడుకుంటే శాంతి, సంపద, రక్షణ. ఆశీస్సులు మెండుగా లభిస్తాయని అందరికీ నమ్మకం. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు కొలిచే దేవత వాసవీ కన్యకా పరమేశ్వరి. త్యాగానికి, శక్తికి, సంకల్పానికి ప్రతీకైన అమ్మవారికి ప్రభుత్వం తరఫున తొలిసారిగా పట్టువస్త్రాలను సమర్పించడం పూర్వ జన్మ సుకృతం" అని చంద్రబాబు పేర్కొన్నారు. వాసవీ మాత ఆలయం, వాసవీధామ్‌లో చంద్రబాబు సుమారు రెండు గంటలు గడిపారు.

నేడు అన్నమయ్య జిల్లాకు సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లెలో పర్యటించనున్నారు. గన్నవరం నుంచి విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.05 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.20 గంటలకు సంబేపల్లెకి వస్తారు. ఒంటిగంటకు సంబేపల్లెలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొంటారు. 1.50 గంటలకు పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి పింఛన్ అందజేస్తారు. అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

బీసీలకు అన్ని విధాల అండగా ఉంటాం

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దానికి కొనసాగింపుగానే తెలుగుదేశం పార్టీ చట్ట సభల్లో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా బీసీలకు అవకాశాలు కల్పించిదన్నారు. పెనుగొండ హెలిప్యాడ్ వద్ద శెట్టిబలిజ, గౌడ, యాదవ, శ్రీశయన తదితర గీత కార్మిక సంఘాల సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. "బీసీలంటే తెలుగుదేశం.. తెలుగుదేశం అంటే బీసీలు. వారిని రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చింది టీడీపీ. వారికి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా కూడా రిజర్వేషన్‌లు కల్పించాలని పోరాడుతున్నది టీడీపీయే. గడిచిన ఎన్నికల్లో 141 బీసీ కులాలు ఏకమై టీడీపీకి అండగా నిలబడ్డాయి. అన్ని స్థాయిల్లోనూ బీసీలకు టీడీపీ న్యాయం చేసింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 10 శాతం మద్యం షాపులను కల్లుగీత కార్మికులకు కేటాయించాం. అందులో 50 శాతం డిపాజిట్‌తోనే షాపులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. యాంత్రీకరణతో కుల వృత్తులు పోయాయి. చేతి వృత్తులకు కష్టకాలం వచ్చింది. కల్లుగీతకు కష్టం వచ్చింది. అందుకే బీసీ వర్గాల్లో కుల వృత్తులందరికీ, వెనుకబడిన వర్గాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎన్డీఏ, టీడీపీ కట్టుబడి ఉన్నాయి. నేను.. పవన్ కల్యాణ్.. బీజేపీ కూడా బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయాన్ని పది మందికీ చెప్పండి. పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం బలంగా ఉంటుంది. గత ఐదేళ్లు రాష్ట్రం అధోగతి పాలైంది. పార్టీ శ్రేణులు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. అటువంటి చీకటి రోజులు మళ్లీ రాకూడదు. భవిష్యత్తుపై భరోసా ఇవ్వడానికి 2047 విజన్ తీసుకొచ్చాం. అప్పటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతాం. గీత కార్మికులను అభివృద్ధి చేస్తాం" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పెనుగొండకు విచ్చేసిన చంద్రబాబుకు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి అంజిబాబు, బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు స్వాగతం పలికారు

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్: మంత్రి నారా లోకేశ్

వెల్లడించారు. డీఎస్సీ ప్రక్రియ మార్చిలో ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపే పూర్తి చేస్తామని తెలిపారు. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండడం తెలిసిందే. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ నియామకాలు చేపట్టింది తామేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతోందని, విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో టీచర్ల అభిప్రాయాలు ఉంటాయని వివరించారు.

విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు వింటున్నారని, ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

విద్యా వ్యవస్థలో అనాలోచిత నిర్ణయాలు తీసుకోకూడదని, అందుకే తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో భాగస్వాములతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు: రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్



**మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్న కేసీఆర్**

**రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని విమర్శ**

**ఎవడో చెప్పిన మాటలు విని ప్రజలు ఓటేశారని వ్యాఖ్య**

తెలంగాణ

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను మౌనంగా, గంభీరంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకు ఉన్న అలవాటు అని చెప్పారు. ఫిబ్రవరి నెల చివర్లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో జహీరాబాద్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయని కేసీఆర్ విమర్శించారు. కాళేశ్వరం, బసవేశ్వరం, సంగమేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రభుత్వం ఎందుకు ఆపిందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుపై దండయాత్ర చేయాలని హరీశ్ రావుకు చెపుతున్నానని అన్నారు.

ఎవడో చెప్పిన మాటలు నమ్మి ప్రజలు ఓటు వేశారని... తెలంగాణకు మంచి గుణపాఠం జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కైలాస ఆటలో పైకి పోయిన తర్వాత పెద్ద పాము మింగినట్టు రాష్ట్ర పరిస్థితి తయారయిందని అన్నారు. కరోనా సమయంలో కూడా తాను రైతు బంధు ఇచ్చానని, రైతుల కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చానని... ఇప్పుడు అంతా గంగలో కలిసిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టిందని... రాజకీయాల కోసం పుట్టింది కాదని అన్నారు.

# టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం.. నిర్ణయాలు ఇవే

మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు.

రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ గడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

పార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# వెయిట్ లిఫ్టర్ నీలం రాజుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు

క్రీడాంశం 67 కిలోల కేటగిరీలో గోల్డ్ మెడల్ గెలుచుకున్న ఏపీకి చెందిన కె. నీలం రాజుకు హృదయపూర్వక అభినందనలు. నీ అంకితభావం, కఠోర శ్రమ మన రాష్ట్రాన్ని గర్వించేలా చేశాయి. భవిష్యత్తులోనూ నువ్వు ఇలాంటి విజయాలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద కిటకిట

ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినప్పటి నుంచి ఇదే ఒరవడి కనిపిస్తోంది. ముఖ్యంగా, గత కొన్ని రోజులుగా ఏపీలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద విపరీతమైన రద్దీ కనిపిస్తోంది. క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు, ఇతర రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారితో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఒక్కసారిగా రద్దీ పెరగడంతో సర్వర్లు మొండికేస్తున్నాయి. దాంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిదానంగా సాగుతోంది. ఉదయం వచ్చిన వారు సాయంత్రం వరకు, ఒక్కోరోజు తర్వాత రోజు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు

అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ ప్రధానార్చకులు, అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పెనుగొండలో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# ఫిబ్రవరి 2న పుంగనూరు లో జనసేన బహిరంగ సభ

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 2న 'జనంలోకి జనసేన' బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గంలోని సోమల మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో నాగబాబుతో పాటు తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన చిత్తూరు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొననున్నారు

# గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు... సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు తీవ్ర నిరాశ

**గత ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి**

**వల్లభనేని వంశీ అనుచరుల అరెస్ట్-వంశీపైనా ఆరోపణలు**

**ముందస్తు బెయిల్ కోసం నిందితుల ప్రయత్నాలు**

**హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు**

గన్నవరం

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

# పరవాడ ఎంపిడివో ను సస్పెండ్ చేసిన

## జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మద్యం తాగి డ్యూటీ చేస్తున్న ఎంపిడిఓ ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సస్పెండ్ చేస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈఓ ను తదుపరి చర్యలు చేపట్టాలని సస్పెండ్ అయిన ఎంపీడీవో శ్యాంసుందర్ పరవాడ మండల కేంద్రం విడిచి వెళ్లరాదని ఆదేశించారు. కాగా మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్ డి శ్యాంసుందర్ బుధవారం జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ లో మద్యం తాగి అనవసర మాటలు మాట్లాడడంతో కలెక్టర్ కు అనుమానం వచ్చి వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని పరవాడ కార్యాలయం చేరుకుని ఎంపిడిఓ బ్లడ్ శాంపిల్స్ను సేకరించి మద్యం తాగి ఉన్నది లేనిది గుర్తించాలని ఆదేశించారు. దీంతో పరవాడ చేరుకుని ఎంపి డిఓ కార్యాలయంలో ఎంపీడీవో బ్లడ్ శాంపిల్స్ను సేకరించారు. అయితే అప్పటికే మద్యం తాగి ఉన్నట్లు వస్తున్న వాసన మరియు మద్యం తాగినట్లు నిర్ధారణ తో ప్రాథమిక దర్యాప్తు నివేదికను అందించగా, మరోవైపు డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగుల నుండి తీసుకున్న స్టేట్మెంట్లపై నివేదికను జిల్లా కలెక్టర్కు అందించడంతో ఎంపీడీవో తీరు సరిగా లేదని అంటూ జిల్లా కలెక్టర్ సిసిఏ రూల్స్ ఆధారంగా జీవో ఎంఎస్ నెంబర్ 382 జిఏ జారీ చేసిన జీవోను అనుసరించి ఎంపీడీవోను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారి చేశారు. పరవాడ మండల పరిషత్తుకు కొత్త ఎంపిడిఓ ను నియమిస్తారా లేదా ఉన్న వారికే ఇంచార్జ్ ఇస్తారా అనే విషయంపై జిల్లా పరిషత్ సీఈవో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఇప్పటికే జిల్లా పరిషత్ అధికారులకు ఇక్కడ ఎంపీడీవో తీరు పై ఫిర్యాదులు అందిన వారు మౌన%శీ% వహిస్తూ ఉండడంతో స్థానికంగా పనిచేస్తున్న సిబ్బంది కూడా ఎంపీడీవో ఎన్ని ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఇన్ని రోజులు ఓరుస్తూ వచ్చారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ దృష్టిలోనే ఎంపిడిఓ పడటంతో ఈరోజుకి మాకు విముక్తి కలిగిందని అంటూ సిబ్బంది గురువారం ఆనందంగా కనిపించారు. బుధవారం సాయంత్రం డిఎంహెచ్వో బ్లడ్ శాంపిల్స్ సేకరించగానే బయటికి వెళ్లిపోయిన ఎండిఓ శ్యాంసుందర్ గురువారం విధులుకు హాజరు కాలేదు.




## విశాఖపట్నం స్టీల్ సిటీలో హరిరాజు కుమారుడు ఉపనయం

### హాజరైన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్,

విశాఖ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
విశాఖపట్నం స్టీల్ సిటీలో హరిరాజు కుమారుడు ఉపనయం కార్యక్రమమునకు హాజరైన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్,వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్వ శాఖ స్టీల్ ప్లాంట్ పబ్లిక్ రూల్:విశాఖపట్నం స్టీల్ సిటీలో హరిరాజు కుమారుడు ఉపనయం కార్యక్రమమునకు హాజరైన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్,వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్. దీనితోపాటు ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలు ఒక బూటకం,ఆయన నాటకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు:

## శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**చంద్రబాబు జిమ్మిక్కులు జగన్ మోహన్ రెడ్డి దగ్గర పని చేయవు:మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**ఉత్తరాంధ్రాకి పెద్దదిక్కు బొత్స సత్యనారాయణ: కరణం ధర్మశ్రీ**

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జిగా కరణం ధర్మశ్రీ పరిచయ కార్యక్రమానికి శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ,మాజీ మంత్రులు అంబటి రాంబాబు,గుడివాడ అమర్నాథ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు హాజరయ్యారు. మొదట కరణం ధర్మశ్రీ అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకుని అనంతరం కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు.



అనకాపల్లి జిల్లా కసింకోట సరోజినీ విల్లా గెస్ట్ హౌస్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా శాసనమండలి ప్రతిపక్ష









నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు అంబటి రాంబాబు గుడివాడ అమర్నాధులు కరణం ధర్మశ్రీ తో కలిసి దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు గుడివాడ అమర్నాథ్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు %mlc% కళ్యాణి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మనసాల భరత్ కుమార్,దంతులూరి దిలీప్ కుమార్,కంబాల జోగులు జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు మరియు జిల్లాలోని ముఖ్య నాయకులు హాజరయ్యారు. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ వీరిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ ఈ ప్రాంతంలో వైసీపీకి లక్కు, దిక్కు అని,అంబటి రాంబాబు అంటే వైసీపీలో కిక్కు అని అన్నారు. చంద్రబాబు మాయ మాటలు చెప్పి మోసం చేశాడనీ,ఎనిమిది నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేనని బాబు చేతులెత్తెసాడనీ ఎద్దేవా చేసారు. నాకు అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడిగా అవకాశం ఇచ్చిన వైఎస్ జగన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

అనకాపల్లిలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవడంలో నా పాత్ర కీలకంగా ఉంటుందని నూకాంభిక అమ్మవారిపై ప్రమాణం చేస్తున్నాననీ అన్నారు.

మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాలలో మంచి పేరున్న నాయకుడు బొత్స సత్యనారాయణ అని పార్టీ ఓడినా మండలి ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్న వ్యక్తి బొత్స అని అన్నారు. 164 స్థానాలు ఎందుకు వచ్చాయో కూటమి నేతలకే అర్ధం కావడం లేదనీ అన్నారు.వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ పునఃనిర్మాణం జరుగుతుందను అన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మాట ఇచ్చి మోసం చేయడం చంద్రబాబు సహజ గుణం అని,చెప్పింది చెయ్యడం చేయగలిగినదే చెప్పడం వైఎస్ జగన్ సహజ గుణం అని అన్నారు. ఎన్నికలకు ముందు ఒక్క అబద్ధం చెప్పడానికి కూడా జగన్ ఒప్పుకోలేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీలు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు కార్పొరేటర్లు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు మాడులలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు శ్రీనాథ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెల్లవారుజాము 5 గంటలకు నగర సంకీర్తన నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి ఊరేగింపు ఏర్పాటు చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా జాయింట్ సెక్రెటరీ పుట్ట మురళీకృష్ణ, మండల మహాసభ అధ్యక్షులు కొట్యాడ భాస్కరరావు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మోదమ్మకు అర కిలో వెండి విరాళం..

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన గెంజి జగ్గారావు, కన్నతల్లి కుమారులు గెంజి రాజేష్ కుమార్ ఉప సర్పంచ్, దంపతులు, గెంజి సుభద్రరావు దంపతులు, గంగి నరసింహమూర్తి నాయుడు దంపతులు అర కిలో వెండిని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, రాయపు రెడ్డి కొండలరావు, కోన అప్పలనాయుడు,పడాల సత్యనారాయణ, కలిమి శివ, జొన్న పల్లి నాగరాజు, కలిమి గోపాల్,పోతిన జగదీష్, జాజి మొగ్గల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు...

## వివిధ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగింపు..

## రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు...



మాడుగుల **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు వాల్ పోస్టులను తొలగించే కార్యక్రమానికి ఎంపీడీవో కొంకి అప్పారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండలంలో గల 29 పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తూ రాజకీయ నాయకులు పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించి,రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఆదేశించారు. దీంతో మాడుగుల మండలంలో ఉన్న 29 పంచాయతీలలో కార్యదర్శులు చర్యలు తీసుకొని రాజకీయ ఫ్లెక్సీలు తొలగించడంతోపాటు, వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేసే పనిలో పడ్డారు. ఎక్కడ ఏ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఉండకూడదని ఎంపీడీవో ఆదేశాల మేరకు తాము అన్ని తొలగిస్తున్నామని ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన మునగపాక మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు

మునగపాక **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మునగపాక మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీలోనే పలు కీలక అంశాల గురించి చంద్రబాబు నాయుడుతో దొడ్డ శ్రీనివాసరావు చర్చించారు

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినం సందర్భంగా ఈరోజు మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ గారు మాట్లాడుతూ అమ్మవారి దయ వల్లే నేను ఈరోజు ఇంత గొప్ప స్థానం లో ఉన్నాను అని తెలుయాజేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడింది అని నమ్మేటటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. దేశ వ్యాప్తంగా చూస్తే ఆర్య వైశ్యులు సంఘం ఎక్కడ ఉంటే అక్కడ భక్తి మరియు క్రమశిక్షణ ఉంటాది అని చెప్పారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారు ఇక్కడికి వచ్చారు ఇక్కడే ఉన్నారు అమ్మవారి ఆశీస్సులతో అమ్మవారి ప్రాంగణంలో ఒక రోజంతా ఉండి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని వెళ్లారు కాబట్టే ఈరోజు అంత గొప్ప స్థాయిలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారని తెలియజేశారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ సంభవామి యుగే యూగే అమ్మవారి ఈ రాష్ట్రంలోని ప్రజలకు మంచి జరగాలని కటాక్షించారు కాబట్టే మంచి ప్రభుత్వం వచింది అని నేను నమ్ముతున్నాను అన్నారు. అలానే ఒక రాష్ట్ర పండగ ఈ వాసు వాసవి అమ్మవారి దినోత్సవాలు జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలానే ముఖ్యమంత్రి గారు స్వయంగా పెనుకొండ వెళ్లి అమ్మవారి సమీక్షంలో ఉండి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీన్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.

# గ్రామ పెద్దలు మరియు ప్రజల మధ్యలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు నిన్న రాత్రి మునగపాక తులసి కళ్యాణ మండపంలో గ్రామ పెద్దలు మరియు ప్రజల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బొడ్డేడ ప్రసాద్ జన్మదిన సందర్భంగా మునగపాక లోని గ్రామ పెద్దలు మరియు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జన్మదినం సందర్భంగా మునగపాక గ్రామంలో ఉన్న వివిధ రంగాల్లో సేవలందించిన మునగపాక గ్రామ పెద్దలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు బొడ్డేడ ప్రసాద్ సైన్యం, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

# శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న వైఎస్ఆర్సీపీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ

అనకాపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుగా నియమితులైన కరణం ధర్మ శ్రీ శ్రీశ్రీనూకంబిక అమ్మవారిని దర్శనం చేసుకున్నారు అమ్మవారి ఆశీర్వచనం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ ,80 వ వార్డ్ ఇంచార్జ్ %ఖ.వీ%, నాయుడు, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, మాజీ కౌన్సిలర్ నడిశెట్టి మధు , వాణిజ్య విభాగం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,శ్రీధరాల మనోజ్,ఎన్టీఆర్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ మునురు శ్రీను, సూరంపూడి శ్రీకాంత్ అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా, కో కన్వీనర్ ,రాయవరపు జోగిరాజు, అనకాపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పెంటకోట అప్పలనాయుడు (సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్), పెంటకోట శ్రీను (కొలగర్ల సంఘం సెక్రెటరీ (బెల్లం మార్కెట్), సూరిశెట్టి సత్యనారాయణ , రాపేటి మహాలక్ష్మి నాయుడు, కాండ్రేగుల తులసిరావు, దాడి నారాయణరావు, కొంకే శ్రీరామ్మూర్తి, పేలా రాజేష్, పిల్ల రాజు, (జిల్లా కార్యదర్శి), కాండ్రేగుల రాము, వైట్ నాయుడు, కాండ్రేగుల శ్యాము,





# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దాడి రత్నాకర్



అనకాపల్లి**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు భాగంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకములు, పంచామృతాలు అభిషేకం నిర్వహించి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు, గోపూజ, అన్నదానం నిర్వహించారు, ఆలయ మండపంలో 102 వెండి ప్రమీదలతో అమ్మవారికి దీపారాధన అనంతరం ప్రసాదవినియోగం నిర్వహిస్తున్నట్లు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్ గారు, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్ గారు, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు గారు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు గారు. ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్ గారు, సహాయ కార్యదర్శి గ్రంధి వి, వి,యుఎస్,మాణిక్యం గారు,ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు గారు





## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు

ఏలేశ్వరం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ రోజు









సందర్భంగా ఏలేశ్వరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ మరియు వనిత క్లబ్ మరియు ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో ఉదయం ఐదున్నర గంటల నుండి కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి అభిషేకములు చేశారు.సాయంకాలం జై వాసవి అనే అమ్మవారి నినాదంతో ప్రమిదల వెలుగుల్లో నగర పంచాయతీలో సంకీర్తనలు చేశారు.ఎన్డీఏ కూటమి రాష్ట్ర పండుగగా ఆమోదించి ఆర్యవైశ్యల ఖ్యాతిని పెంపొందించినందుకు ఆర్య వైశ్యులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కంచర్ల అశ్విని రమేష్,సెక్రటరీ ఇమ్మడిశెట్టి రత్న కృష్ణ,ట్రెజరర్ వూర సుప్రియ మణికంఠ మరియు క్లబ్ సభ్యులు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులు పరిశీలన

### ఎంపీడీవో ఏ.రాజు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
మండలంలోని కలవచర్ల గ్రామంలో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను స్థానిక టిడిపి సీనియర్ నేత గ్రామ సర్పంచ్ వడ్డి వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో, ఇంచార్జ్



డిఎల్పిఓ ఏ.రాజు పరిశీలించి వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించి,గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ రహదారికి ఎంపిపి నిధులు రూ. 5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో సుమారు 70 మీటర్ల పొడవు గల సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇవి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ వ్యవస్థ ఆధ్వర్యంలో నిర్మాణం పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబ్బిలిరెడ్డి వేణి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష- ఎస్సై అశోక్


ఆలమూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
వాహన తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుచున్న ముగ్గురు వ్యక్తులను ఆలమూరు ఎస్సై ఎం అశోక్ అదుపులోనికి తీసుకొని మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, ఆలమూరు కోర్టు మేజిస్ట్రేట్ వి నాగేశ్వరావు నాయక్ కోరుమిల్లి గ్రామంనకు చెందిన అర్లపల్లి శ్రీరామకృష్ణ ఆలమూరు గ్రామంనకు చెందిన పాండురాజుల భాస్కర్ గణేష్ మడికి గ్రామంనకు చెందిన కొప్పిరెడ్డి



శ్రీను లకు ఒక్కొక్కరికి 30 రోజులు జైలు శిక్ష విధించినారు అని ఆలమూరు ఎస్సై ఎం అశోక్ తెలిపారు ఎస్సై మాట్లాడుతూ ఇక మీదట కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే విధముగా హెల్మెట్ ను తప్పని సరిగా ధరించాలని, తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాహనదారులకు ఎస్సై అశోక్ తెలిపారు

## పదవి విరమణ పొందిన ఏలేశ్వరం తహశీల్దార్ వెంకటేశ్వరరావు

ఏలేశ్వరం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
మండల తహశీల్దార్ ఆర్.వి.వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంపిపి గొల్లపల్లి బుజ్జి,వైస్ ఎంపిపి చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావులు హాజరై తహశీల్దార్ కు శాలువలతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపిపి గొల్లపల్లి మాట్లాడుతూ తాసిల్దార్ వెంకటేశ్వర చేసిన సేవలు ఎనలేని వని కొనియాడారు. అంతేకాకుండా రెవెన్యూ శాఖలో ఎంతో వత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని,ప్రతీ




ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని అన్నారు.మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని,పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోలు కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయ్ బాబు, ఎంపీటీసీ కొప్పుల బాబ్జి, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏలేరు జలాశయంలో చేప పిల్లలు విడుదల

ఏలేశ్వరం( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరం గ్రామం వద్ద ఏలేరు జలాశయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి కె కరుణాకరరావు చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 1,38,600 కట్ల,రోహు,మృగాలా వంటి మేలు జాతి నాణ్యమైన చేప పిల్లలను విడుదల చేసామన్నారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు 60% సబ్సిడీతోను,బీసీలకు 40 శాతం సబ్సిడీతోను మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లలను అందిస్తుందన్నారు.రిజర్వాయరులో మత్స్య సంపదను పెంచుట ద్వారా లైసెన్సుడ్ మత్స్యకారులకు ప్రయోజనకరంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు పెంచుకొనుటకు తోడ్పడుతుందని తెలియచేశారు.దీనిలో భాగంగా మత్స్యకారులకు ఎన్ఎఫ్డిపి గుర్తింపు



ప్రొవిజనల్ ధ్రువపత్రాలను మత్స్యకారులకు పంపిణీ చేశారు.మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ తరపున అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందంజ వేయాలని,అభివృద్ధి పథంలో నడవాలని మత్స్యకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో

కాకినాడ ఎఫ్ డి ఓ ఆర్ నూకరాజు,మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్రరావు,ఫీల్డ్ మాన్ కె సురేష్,గ్రామ మత్స్య సహాయకులు వి. శ్రీనుబాబు,జె అచ్చిరాజు,జె సునీత,ఎం మౌనిక,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

## చెత్తకుప్పలతో ఉక్కిరి బిక్కిరి

సాలూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
ఈ..వారంలో రెండవసారి చెత్తకుప్పలను ఆర్పడం అనేది జరిగింది.. సాలూరు మున్సిపాలిటీకమిషనర్ గారికి తెలియపరిస్తే కాంట్రాక్టులు



మూడు నెలల్లో సాలూరులో ఉన్న భారీ చేతకుప్పలన్నీ ట్రాన్స్పోర్ట్ అయిపోతావని కాంట్రాక్టు టెండర్లు అయ్యావని తెలియపరిచారు ఈలోపు ఈ మంటల నుండి వచ్చి వెలువడే విష వాయువు పొగ వల్ల చుట్టుపక్కల ప్రజలు ఉక్కిరిబిక్కురవుతున్నారు ఫైర్ స్టేషన్ వారు తెలియపరుస్తూ... మున్సిపాలిటీ ట్యాంకుల ద్వారా వీటిని అరుపుకోవాలని తెలియజేశారు సిబ్బంది వారు ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులతో పొగ మంటలను అదుపుచేసి ఆర్పాలని స్థానిక కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు వెల్లడించారు.. ఆరు నెలలు వర్షాకాలంలలో పొగ ఉండదని వర్షాకాలం తర్వాత భారీగా పొగ మంటలు ముట్టిస్తున్నారని వాటి వల్ల అనారోగ్యానికి ప్రజలు గురవుతారు.. త్వరగా చెత్తని ట్రాన్స్పోర్ట్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు..31/1/2025.. పార్వతిపురం మన్యం జిల్లా

## శంబర,పోలమాంబ జాతర అనుపోత్సవం

### ముగింపు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి

### ఉత్సవకమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు.

సాలూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
సాలూరు:- ఉత్తరాంధ్ర ఇలవేల్పు గిరిజనుల ఆరాధ్యదైవం కోర్కెలు తీర్చేకల్పవల్లి,శంబర,పోలమాంబ జాతర,అనుపోత్సవం దిగ్విజయంగా పూర్తిచేసిన ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు సహకరించిన యువత,కు ఉత్సవ కమిటీ అధ్యక్షులు నైదాన తిరుపతిరావు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈసందర్భంగా శంబర, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు. మాట్లాడుతూ శంబర,జాతర చరిత్రలో ఇంతవరకు మును పెన్నాడూ లేనివిధంగా అమ్మవారి జాతర,ను దిగ్విజయంగా పూర్తి చేసిన ప్రజలందరి కృతజ్ఞతలు తెలుపుతూ శంబర,జాతర భక్తులకు విచ్చేసిన ప్రజలందరూ ఎలాంటి అవాయించినీయ సంఘటనలు



జరగకుండా పోలీసు వారికి ఉత్సవకమిటీ సభ్యులు తగుజాగ్రత్తలు చేపట్టి గ్రామ ప్రజలందరికీ మరొకసారి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తు యూన్నామని ఉత్సవ కమిటీ ఛైర్మన్ నైదాన తిరుపతిరావు.తెలిపారు.

## రైతుల సహకారంతో పంట కాలువ శుభ్రం

### చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)
ఆలమూరు మండల పరిధిలోని ప్రవహించే ప్రధాన కాలువలో ఇటీవల కాలంలో గుర్రపుడెక్క చెత్తాచెదారం తో పేరుకుపోయి రైతులకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారు గురువారం నాడు పత్రికలో ప్రకటన వెలువడింది. ఈ విషయం తెలుసుకొని చింతలూరు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్, జనసేన నాయకులు మరియు రైతులు సహకారంతో పంట కాలువకు ఇరువైపులా పేరుకుపోయిన




గుర్రపుడెక్క,తూడు, కరనాచు తొలగింపు చర్యలు చేపడుతున్నారు మందులతో పిచికారి చేశారు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను, వ్యర్థాలను తొలగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలూరు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వైట్ల గంగరాజు, జనసేన నాయకులు బుంగ కుమార్, అన్ లైన్జనసేన ప్రెసిడెంట్ దేశభక్తుల సత్యనారాయణ, మరియు మట్టా రామకృష్ణ, వాకా వెంకటేశ్వర్లు,అత్తిలి జగదీష్, రైతులు పాల్గొన్నారు.

# కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి పందిరి రాట మహోత్సవాలు

కైకలూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





శుక్రవారం పందిరి రాట మహోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు మంత్రాలు నడుమ గ్రామ పెద్దలు సమక్షంలో శుక్రవారం ఉదయం 10 : 55 నిమిషాలకు నిర్వహించడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కుచిపూడి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ది 01/03/25 నుండి ది 13/03/25 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పందిరిపల్లి గూడెం సర్పంచ్ భలే వెంకటరమణ భర్త సముద్రుడు శృంగవరపుపాడు ఎంపీటీసీ బలే నాగమణి భర్త రామారావు, అల్లూరి వెంకన్న బాబు, కొల్లి రాంబాబు, శృంగవరపుపాడు మాజీ సర్పంచ్ ఘంటసాల సీతారామాంజనేయులు తదితర పాటు పెద్ద సంఖ్యలో భక్తులు మరియు ఆలయ అర్చకులు పేటేటి పరమేశ్వర శాస్త్రి, పేటేటి నాగేశ్వరరావు, సప్తపది పారాయణదారు, టీవీఎన్ శాస్త్రి వేదమంత్రాలు నడుమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి కుచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో అపూర్వ ఘన స్వాగతం

( పబ్లిక్ రూల్ ప్రతినిధి)









శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెనుగొండ అగ్రికల్చర్ మార్కెటు కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్ నందు ఉదయం 11:53 నిమిషాలకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనస్వాగతం పలికిన వారిలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్పర్సన్ పీతల సుజాత, మాజీ పార్లమెంటు సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు ఉండి టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు ముళ్ళపూడి వెంకటకృష్ణారావు, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి, సర్పంచి నక్కా శ్యామల సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగింది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



తణుకు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఇఓ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో సమావేశమై తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై పిపిటి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకునేందుకు అవకాశాలను మెరుగుపరిచేలా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలు విద్యావంతలైతేనే దేశం ప్రగతివైపు పయనిస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా విద్యార్థులను చక్కటి విద్యతో తీర్చిదిద్దాలన్నారు. ఒక గురువుగా మీరు నేర్పే విద్య పిల్లల భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందన్నారు. అర కొరకు విద్యార్థులతో నడిచే పాఠశాలను పునర్వ్యవస్థీకరణ ద్వారా పటిష్ట పరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా పరిగణిస్తూ ప్రతి తరగతికి ఒక క్లాస్ టీచర్ ను నియమించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దినదినాభివృద్ధి చెందేలా విద్య బోధన ఆకట్టుకోవాలన్నారు. ఈ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేసేటప్పుడు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలని, వారు వెళ్ళే మార్గంలో జాతీయ రహదారి దాటడం, రైల్వే ట్రాక్ దాటడం, తదితర ప్రమాదకర ఇబ్బందులను ఖచ్చితంగా సమీక్షించుకోవాలన్నారు. పాఠశాలల విలీతంపై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలనచేసి తుది నివేదికను సమర్పించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి, ఇరగవరం ఎంఈఓలు డి.ఎం.సత్యనారాయణ, వి.హైమావతి, వి.హనుమ, పిఎంకె జ్యోతి, ఎం.శ్రీనివాస్, టీవీ రామకృష్ణ, ఎన్.రమేష్, ఎం వి ఎల్ కె ప్రసాద్, ఎస్ శ్రీనివాస్ రావు, జిబివి ప్రసాద్ రావు, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

రాజానగరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



రాజానగరం మండలం సంపత్ నగరం గ్రామంలో శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా ఇవ్వబడిన ఉచిత ఎలుకల నుందు పంపకంలోభాగంగా ఎడిఎ . డి. శ్రీనివాస్ రెడ్డి పాల్గనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులందరు తప్పకుండ ఎలకల మందును తీసుకొని సామూహికంగా పెట్టడం ద్వారా ఎలుకలను నివారించవచ్చని తెలిపారు. మందును 96 శాతం నూకలు o2 శాతం నూనె లేదా డాల్ డా o 2 శాతం ఎలుకల మందును కలిపి పొలంలో పొట్లం కట్టి ఎలుకల కన్నాల వద్ద ఉంచనలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయ అధికారి పాల్గోని మండలం రైతు సేవ కేంద్రలో అందరు రైతులు ఎలుకల మందును తగుసుకోవాల అని తెలిపారు. ఈ కార్యక్ర క్రమం వ్యవసాయ అధికారి. యస్.కె. ఇమామి ఖాసిం . గ్రామ వ్యవసాయ అధికారి యన్. ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏలేరు జలాశయంలో చేప పిల్లల విడుదల

ఏలేశ్వరం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరం గ్రామం వద్ద ఏలేరు జలాశయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1,38,600 కట్ల,రోహు, మృగాలా వంటి మేలు జాతి నాణ్యమైన చేప పిల్లలను ఎస్సీ, ఎస్టీలకు 60% సబ్సిడీతోను,బీసీలకు 40 శాతం సబ్సిడీతోను మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కె కరుణాకరరావు చేప పిల్లలను విడుదల చేసిన్ మాట్లాడుతూ రిజర్వాయరులో మత్స్య సంపదను పెంచుట ద్వారా లైసెన్సుడ్ మత్స్యకారులకు ప్రయోజనకరంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు పెంచుకొనుటకు తోడ్పడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు ఎన్ఎఫ్డిపి గుర్తింపు ప్రొవిజనల్ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ తరపున అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందంజ వేయాలని,అభివృద్ధి పథంలో నడవాలని మత్స్యకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎఫ్ డి ఓ ఆర్ నూకరాజు,మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్రరావు,ఫీల్డ్ మాన్ కె సురేష్,గ్రామ మత్స్య సహాయకులు వి. శ్రీనుబాబు,జె అచ్చిరాజు,జె సునీత,ఎం మౌనిక,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు

# మార్చి 8 వరకూ అమలులో ఎన్నికల ప్రవర్తనా నియమావళి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు





నరసరావు పేట, ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

జనవరి 29న కృష్ణా - గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రకటనతో జిల్లాలో అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్చి 8 వరకూ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. ఫిబ్రవరి 03న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు.

జిల్లా అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు, రాజకీయ నాయకులకు ప్రకటనలతో ఉన్న క్యాలెండర్లను తొలగించాలన్నారు. కూడళ్లలో రాజకీయ నాయకుల విగ్రహాలకు నిబంధనల ప్రకారం ముసుగులు వేయాలన్నారు. గాంధీ, అంబేద్కర్ ల విగ్రహాలకు ముసుగులు వేయాల్సిన అవసరం లేదన్నారు. వెయ్యికి పైగా ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన చేయాలన్నారు.

స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కృష్ణా - గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, డీపీఓ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి రమణా రెడ్డి, జిల్లా పశు సంవర్థక అధికారి కాంతారావు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు( స్పీకర్ పై ) సిపిఐ నాయకు లు ఫైర్



కొయ్యూరు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు జీవనం కొనసాగిస్తున్నారు' రాజ్యాంగంలో షెడ్యూల్ తెగల కోసం (ఎస్ . టి ) కోసం1/70 చట్టం ప్రతిష్టముగా ఆనాడు గిరిజన కోసం చేశారు ఇలాంటి చట్టం సవరించటం అనడం గౌరవ స్పీకర్ మాట్లాడడం గిరిజనులను మనోభావాలను దెబ్బతీయటం సరికాదు ప్రతి మనిషికి గుండె ఎంత అవసరమో అలాగే గిరిజనులకు 1/70 చట్టం ఉండు తీరాలి ఇటీవల కాలంలో జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టేసింది ఇలాంటి తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకము. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇరవాడ దేవుడు జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు దర్శి సతీషు మండల గిరిజన సమైక్య కార్యదర్శి పుట్టు కోరి దార మల్లేష్ మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు మాజీ వైస్ సర్పంచ్ ఇరువాడ రాజు పాల్గొన్నారు

# ప్రతి రక్తదాత ప్రాణదాతే

## ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

తాడేపల్లిగూడెం. ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

. రక్తదానం చేసే ప్రతి రక్తదాత ప్రాణధాతతో సమానమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి అన్నారు. నిట్ లోని డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్, ప్రయత్నం క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాంగణంలోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రక్తపు బొట్టు ఆయువు పట్టు వంటిదని తెలిపారు. తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి సరైన సమయానికి రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరమైన వారికి విద్యార్థులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడటంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని సూచించారు. రక్తం దానం చేస్తే నీరసించిపోతారనే అపోహ కొంత మందిలో ఉందని, ఆరోగ్యంగా ఉన్నవారు ఎన్నిసార్లైనా రక్తదానం చేయవచ్చని, ఎటువంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. ముందుగా రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి, డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆచార్యులు డాక్టర్ రాముడు రక్త దానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.



ఏలూరు జనరల్ ఆసుపత్రి వైద్యాధికారిణి పావని ఆధ్వర్యంలో గూడెం ప్రభుత్వాసుపత్రికి చెందిన సిబ్బంది మొత్తం 244 మంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన విద్యార్థులందరికి

హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సౌజన్యంతో సమకూర్చిన లంచ్ బాక్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ క్లస్టర్ హెడ్ బి.రూపేష్ కుమార్, మేనేజర్ బాలకృష్ణ, డీన్ లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కే.హిమబిందు, డాక్టర్ జీబి.వీరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొరువాడ లో ఘనంగా రాముల వారి తీర్థం.

కె.కోటపాడు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)




మండలం లోని కొరువాడ గ్రామంలో శుక్రవారం రాముల వారి తీర్థం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. . మధ్యాహ్నం గుర్రపు పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. గ్రామంలో ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కలకలలాడింది. రాత్రికి రామాలయం వద్ద సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గ్రామ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి ఆధ్వర్యంలో మరియు గ్రామ కమిటీ సభ్యులు నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ చీపురుపల్లి రామారావు, ప్రస్తుత ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చీపురుపల్లి అచ్చి బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో మనకెంత?

## ఏ శాఖకు ఎన్ని నిధులొస్తాయి?

## మధ్యాహ్నంకల్లా వివరాలివ్వాలి

## ప్రభుత్వ విభాగాలకు రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్దేశం



అమరావతి,( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

కేంద్రం శనివారం ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లో.. మన రాష్ట్రానికి ఏ మేరకు ప్రయోజనాలు లభిస్తాయో వివరాలు తెలియజేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ వివిధ ప్రభుత్వ శాఖలను ఆదేశించింది. సదరు బడ్జెట్‌లో ఏ శాఖకు ఎన్ని నిధుల వచ్చే అవకాశం ఉందో శనివారం మధ్యాహ్నం 3 గంటలకల్లా తమకు సమాచారమివ్వాలని ఉత్తర్వులిచ్చింది. సంబంధిత వివరాలను సీఎం చంద్రబాబుకు అందజేయాలని స్పష్టం చేసింది. బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యం లభిస్తుందని రాష్ట్రప్రభుత్వం ఆశిస్తోంది. నదుల అనుసంధానం, టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు తోడ్పాటు లభిస్తుందని అంచనా వేస్తోంది. డిసెంబరు 20వ తేదీన ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రానికి కొన్ని సాయాలను అభ్యర్థించారు. 'రాజస్థాన్‌లో నదుల అనుసంధానించడానికి సాయం ప్రకటించినట్లే ఆంధ్రలోనూ నదుల అనుసంధానానికి సాయం చేయండి. 2024-25 బడ్జెట్‌లో బిహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి కేంద్రం పూర్వోదయ ప్రాజెక్టును ప్రకటించింది. కోస్తాంధ్ర తుఫాన్లతో, రాయలసీమ ప్రాంతం కరువుతో అల్లాడుతుంటాయి. రాష్ట్రవిభజన వల్ల కూడా మాకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో పూర్వోదయ ప్రాజెక్టులో ఉన్న ఏపీకి కేంద్ర ప్రాయోజిత పథకాలన్నింటిలో 90 శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలి. రోడ్లు, రేవులు, విమానాశ్రయాల నిర్మాణానికి సాయం చేయాలి. పీపీపీ ప్రాజెక్టులన్నింటికీ వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) భరించాలి.

విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రమే వీజీఎఫ్ భరించాలి. కరువుతో ఎడారిలా మారిపోతున్న జిల్లాలకు జల్‌జీవన్ మిషన్, ఇతర ఇరిగేషన్ పథకాల ద్వారా కేంద్రం 90 శాతం, రాష్ట్ర 10 శాతం నిష్పత్తిలో నిధులు అందించాలి. ఏఐ, ఏవియేషన్ యూనివర్సిటీ, పునరుత్పాదక శక్తి వనరులపై పరిశోధనలు చేసే విశ్వవిద్యాలయాలకు ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.100 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలి. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు గ్రాంట్ మంజూరు చేయాలి. చేనేత సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున రాష్ట్రానికి 5 టెక్స్‌టైల్ పార్కులను మంజూరు చేయాలి' అని కోరారు.

# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డాక్టర్ శైలజ



ఏలేశ్వరం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

నగర పంచాయతీ సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ శైలజ వైద్య వృత్తిలో చేసిన సేవలకు గాను ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సిహెచ్ సి చైర్మన్ వాగు రాజేష్,వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు లు డాక్టర్ శైలజ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శైలజ వైద్య వృత్తి పై నిబద్ధతతో పనిచేస్తూ రోగులకు సేవలు అందిస్తారని. డాక్టర్ శైలజ ఆసుపత్రిలో పదవి స్వీకరించిన నాటి నుండి పేద ప్రజలకు ఎన్నో ప్రభుత్వ ఉచిత సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. ఈ అవార్డుకు ఆమె వందకు వంద శాతం అర్హురాలు అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందని ఏమాత్రం తీసుపోకుండా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి, నాయకులు,కార్యకర్తలు మరియు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.